# సహవాసదోషం

రచన.
శ్రీమతి పి, కనకదుర్గ

'ఛీ...ఛీ...పాడు పిల్లలు, పాడుకొంప. వీళ్ళు పిల్లలేనా? ఇది ఒక ఇల్లేనా? అని, నోటికి వచ్చినట్లల్లా తిట్టుకుంటూ విసుక్కుంటున్నాడు. సారధి.

'ఏమిటండీ అంత గా వాళ్ళని కేకలు వేస్తున్నారు. ఏదో 'చిన్నపిల్లలు' వాళ్ళు మిమ్మల్ని ఏమి చేశారండీ? అంటూ వచ్చింది శ్యామల వంటగదిలోనుండి. సారధి కేకలకు బెదిరిపోయిన పిల్లలు తల్లి రాగానే తల్లి వెనుకకు చేరారు.

'అక్కడచూస్తే శ్యామలకు ఏమీ కనిపించలేదు. ఆ కేకలకు కారణం ఊహించలేక పోయింది. 'అసలు ఏమయిందండి'? అని. అడిగింది. మళ్ళీ......'ఇంకా ఏమయింది'? అని అడుగుతున్నావా? నువ్వా! చక్కనితల్లివి, వాళ్ళు రత్నాలలాంటి పిడ్డలు, పిల్లల్ని పెంచే తీరు ఇదేనా? మళ్ళీ బి. యస్. సి....హోమ్ సైన్సు వెలిగించావుగా! అలా చూడు! చిన్నవాడు, యింతంగా ఎలా వలకపోశాడో,! ఈ టేబుల్ క్రింద చిట్టి చూడు ఏమి చేస్తోందో...'

'ఏదో పొరపాటున చిన్నవాడు యింతా పారపోశాడు. మాటమాటకి నా, బి. యస్. సి. చదువుని ఎత్తి పొడుస్తారెందుకు? గోరంతలు కొండంతలు చేస్తారు ప్రతీదాన్ని;' అంటూ టేబిల్ క్రింద ఉన్న చిట్టిని, చూచేసరికి కళ్ళనీళ్ల పర్యంతమైనది శ్యామలకి, యింటు వొళ్ళంతా పులుముకుంది.

'అసలే పని తెమలక సతమత మవుతుంటే, ఇదొక పని కల్పన, అనుకుంటూ చిట్టి, వళ్ళు కడగటానికి పెరట్లో తీసుకునిపోయింది.'

'ఆ పూటకి ఎలాగో భోజనం ముగించుకుని, కాలేజీకి వెళ్ళిపోయాడు సారధి. పిల్లలకు అన్నాలుపెట్టి, తానూ కొంచెం ఎంగిలి పడిలేచింది శ్యామల.ఏమిటో! ఈరోజు తన మనస్సంతా అదోలా ఉంది. చిట్టిని, నిద్రపుచ్చిన శ్యామల, మెదడులు అనేక ఆలోచనలు సుళ్లుతిరుగుతున్నాయి.ఎంతమంచివారు, ఎలా అయిపోయారు. చీటికి మాటికి కోపం, ఎందుకో ఊహించలేకపోయింది, శ్యామల......

* * * *

'అప్పట్లో తను చదువుతున్న కాలేజీలోనే, లెక్చరర్ గా ఉండేవాడు. బి. యస్. సి., లాస్టియర్ లో ఉండగానే, సారధితో పరిచయం పడి; అది ప్రేమగా మారటం; వివాహంవరకు రావడం; కులం, శాఖ, ఒకటే అవడంవల్ల, తనవైపు వాళ్ళకి, సారధివైపు వాళ్ళకి, అభ్యంతరం లేకపోయింది. మంచిరోజున పెళ్ళిచూపుల ఏర్పాటు, సారధి, తల్లితండ్రులకు, తను నచ్చడం అనంతరం తాంబూలాలు పుచ్చుకొనడం, అన్నీ కలలోలాగా జరిగిపోయాయి.

పెళ్ళిలగ్నాలు కూడా పెట్టుకున్నారు. ఇంక పెళ్ళి వారంరోజు లుండనగా,...సారధిని, వేరే ఊరికి ట్రాన్స్ ఫర్ చేశారు. వెంటనే వచ్చి ప్రవేశించమని ఆర్డర్సు;.. తను ఎంతబాధపడింది. ఆ రోజున...సారధి, కూడా అలాగే, బాధపడ్డాడు. తనని విడిచి వెళ్ళటానికి. 'శ్యామలా, ఉద్యోగధర్మం నిర్వర్తించాలిగదా, తప్పదు మరి, వస్తా! మళ్ళీ మన కలయిక పెళ్ళిలోనే' ...అంటూ వడివడిగా అడుగులువేస్తూ వెళ్ళిపోయాడు సారధి.

ఆ తరువాత అనుకున్న లగ్నానికే, తనకి వివాహం, జరిగిపోయింది. ఇంక నాలుగు నెలలేకదా! బి...యస్.. సి, కంప్లీట్ చేస్తేగాని తాను రానని అంతకుముందే, సారథితో చెప్పి ఉండడంవల్ల, వేసవి సెలవులలో అమ్మాయి, పరీక్షలు అవీ అయిపోతాయి కదా! అప్పుడు శోభనం జరిపించి తీసుకుని వెళతామని, తనతండ్రితో చెప్పి వెళ్ళిపోయారు సారది తల్లితండ్రులు.

తనకి చదువు పూర్తి అయ్యేదాకా, గడువు ఇచ్చినందుకు, సారధి మంచితనానికి, మనసులోనే, జోహారు అర్పించింది శ్యామల.

శ్యామల, వివాహమయిన నెలరోజులకే సంక్రాంతి పండుగవచ్చింది. అది తొలిపండుగ అవడంవల్ల, అల్లుడ్ని తప్పకుండా రావలసిందని రాశారు శ్యామల తండ్రి రాఘవరావుగారు.

'తనకి సెలవు దొరకడం కష్టం అనీ, సాధ్యమయినంత వరకు రావడానికి, ప్రయత్నిస్తానని, సమాధానం రాశాడు సారధి.

దగ్గరలోనే ఉందన్న సంక్రాంతి పండుగ రానే వచ్చింది. రేపు భోగి అనగా సారధి, ఇంకా రాలేదనే ఆలోచనలతోనే కలతనిద్రపోయింది శ్యామల.

ఆ రోజు భోగి తెల్లవారు జాము 4 గంటలకే లేచి, తలంటుకుంది శ్యామల భర్త రాలేదన్న బాధ ననుభవిస్తూ తల్లికి సహాయం చేస్తోంది...

'అదేమిటే అలా మందకొడిగా ఉన్నావు?' అంది తల్లి 'అబ్బే ఏం లేదమ్మా! బావగారు రాలేదని, చిన్నక్కకి బెంగగా ఉందమ్మా,' అంది శ్యామల చెల్లెలు వనజ హాస్యంగా,...'ఛీ...అన్నీ అబద్దాలే నమ్మా' అంది. శ్యామల.

'ఇంతలో... చిన్నక్కా....చిన్నక్కా.... బావ గారు వచ్చారు.' అంటూ తమ్ముడు, మురళి, పరుగెత్తుకొచ్చాడు. వాడు కూడా తనని ఏడిపించటానికి అంటున్నాడనుకొని, ఉట్టిదో, నిజమో తెలియక వాకిట్లోకి వచ్చింది.

'రిక్షా' దిగిన సారథి సూట్ కేస్‌తో, లోపలికి అడుగు పెట్టాడు. తను బయటికి అడుగు వెయ్యబోయింది. ఇద్దరి కళ్ళూ ఒక్క క్షణం కలుసుకున్నాయి. అంతే! శ్యామల తుర్రుమని లోపలికి పరుగెత్తింది. తన మనస్సంతా ఆనందంగా ఉంది. ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న సమయంలో వనజ వచ్చింది.' 'ఏం చిన్నక్కా ఇందాక నే నన్నమాట అబద్ధమేనా?' అంటూ...తను మాత్రం ఏమని సమాధానం చెప్తుంది.

'తొలిసారి పండుగ, అల్లుడు వచ్చాడని, ఇంట్లో అందరికి సంతోషంగానే ఉంది. కాఫీ ...ఫలహారాల,... అనంతరం .....సారథిని కూడా తలంటుకు రమ్మని పిలిచింది అత్తగారు మీనాక్షమ్మ,...... 'కుంకుడు కాయలతో నాకు అలవాటు లేదండి' నేను సాంపు వాడతాను. అని సాంపుతోనే స్నానం ముగించి వచ్చాడు సారథి ..అతని కళ్లుమాత్రం వెతుకుతూనే ఉన్నాయి శ్యామల కోరకు ....

'అలాగే హాల్లో కుర్చీలో, కూర్చుని పేపరు చూస్తున్నాడు. ప్రయాణం బడలికవల్ల నైతేనేమి? తలస్నానం వల్ల నైతేనేమి అతనికి నిద్రవస్తూన్నట్టనిపించి. వీధిలో కెళ్ళి, మంచంమీద పడుకున్నాడు. నిద్రలేచేసరికి ఎండ తీవ్రంగా ఉంది.

'లేచి హాల్లోకివచ్చాడు. మామగారు పట్టుపంచ కట్టుకుని కూర్చున్నాడు. 'రావోయ్ సారథి నీకోసమేచూస్తున్నాము' వంటయింది భోజనానికి రమ్మంటూ తీస్కెళ్ళేడు.

తనకోసం ఎన్నిరకాలు, పిండివంటలు, ఉన్నా అతనికి ఏమీ ఎక్కడంలేదు. కనీసం వడ్డనటైములో నన్నా శ్యామల, కనిపిస్తుందేమో ననుకున్నాడు. అక్కడా కనిపించలేదు. ఎలాగో భోజనం, ముగించి లేచాడు.

గదిలోకి వచ్చేసరికి ఎదురుగా టేబుల్ పైని కిళ్ళీ కనిపించింది. 'సరే! నీపని ఇలా ఉందా?' .తమలపాకుల సెపంతో నయినా వస్తుందని ఆశించాడు,;

అసలు ఎందుకు కనిపించవట్లు? సిగ్గా? అంతచదువుకున్నా;...అయినా తన దగ్గరసిగ్గుపడవలసిన అవసరం లేదే? ఏమో! ఆడదానికి సిగ్గే ఆభరణం అన్నారు కదా? అది ఆమలులో పెడ్తోందేమో, ఇలా ఆలోచిస్తూ కూర్చున్నాడు సారథి....ఇంతలో అక్కడకి బావమరది... మురళివచ్చాడు. 'మీకు చదువుకుందుకు ఏమైనా పుస్తకాలు కావాలా? బావుగారూ' అంటూ_

'నాకేమీ అక్కరలేదుగాని, మీ చిన్నక్కని అర్జంటూగా రమ్మన్నానని చెప్పు' అన్నాడు, మురళి అటు మేఘాలమీద, ఈ శుభవార్త శ్యామల చెవిని వేశాడు.

'అబ్బ! ఏమిటో! ఇంతకు ముందు ఆయనతో మాట్లాడినప్పుడు ఇంత బిడియపడలేదు. ఇప్పుడు! సిగ్గుదొంతరలు ముంచుకొస్తున్నాయి...ఎలా వెళ్ళడం...'అనుకుంటూనే గదిని సమీపించింది.

'గదిలో అడుగు వేసింది...తలుపు దగ్గరగా వేసిన సారథి'...ఆమెను చుట్టివేశాడు. ఉక్కిరిబిక్కిరి అయింది శ్యామల కాని...కాని...ఆ స్పర్శ తనకు అదో లోకానికి తీసుపోయింది. అబ్బ;...వదలండి...అందుకే నేను రాలేదు: రు.. మీరు... అంటూండగానే సారథి అందుకున్నాడు. 'నేను హద్దులుమీరి ప్రవర్తించనులే, నాకూ తెలుసు ఆ మాత్రం నీ మనసుకు కష్టం కలిగించే పని ఏమీ చేయనని' హామీ ఇస్తున్నాను అన్నాడు ఆమెను వదిలిపెడ్తూ...

అంతదూరం నించి వచ్చింది. నీకు దూరంగా ఉండడానికి కాదుగా! ఇవాళ రేపు రెండురోజులే...రేపు రాత్రికి బయలుదేరి వెళ్ళిపోవాలి ఇంక సెలవులేదు. నా ప్రక్కన కూర్చోవటానికి కూడా నీకు అభ్యంతరమా? 'పోనీ సినిమాకైనా...వస్తావా? అది కూడా తప్పేనా? నీ దృష్టిలో...'

'అబ్బే! నాకేం అభ్యంతరం లేదండీ...తప్పకుండా వస్తాను. మీ మనసుకు కష్టం కలిగించినందుకు క్షమించండి.' అంది...అమాయకంగా...

'క్షమించటానికి నువ్వే తప్పుచేయలేదుగా!...తప్పు చేసినవాణ్ణి నేను.' అంటూ...నవ్వేడు సారథి...ఆనవ్వు.. ఎంత హాయిగా అన్పించింది తన మనసుకు...ఆ తరువాత కూడా సారథి తనకి ఇష్టంలేని పని ఏదీ చేసేవాడుకాదు. ప్రతీ పనికి తన సలహా తీసుకునేవాడు. శ్యామలా నువ్వే కనక లేకపోతే నేనేమైపోయేవాణ్ణో అంటూ ఉండే వారు అలాటివారు ఎలా అయిపోయినారు.

* * * *

సాయంత్రం 4 గll అయింది. కాలేజీనుంచి వచ్చాడు సారథి! అలసటగా ఉన్నందువల్ల నిద్ర ఉపక్రమించాడు. శ్యామల కాఫీ ఇవ్వబోతే అక్కర్లేదని కసురుకున్నాడు. ఆమె చిన్న బుచ్చుకుంది. ఈయన ధోరణి ఏమిటో అంతబట్టకుండా ఉంది. ఆ మర్నాడు భోజనానంతరం, సారథి తోటి లెక్చరర్ అయిన ముకుందంగారి ఇంటికి వెళ్లింది తప్పనిసరిగా...ఆయన టైములో ఈ ఉండేవాడు కాదు

కాని ఆ రోజు మొదటి పీరియడ్ క్లాసులు లేనందువల్ల ఇంట్లోనే ఉన్నాడు.

ఆయన భార్య సుశీల, ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించింది. శ్యామలను భర్తను గురించిన వివరాలను తెలుసుకోవడం ఆమెకు చిన్నతనంగా ఉంది.

ఏవిధంగా సంభాషణ మొదలు పెడితే తను అడగకుండా సమాధానం వస్తుందో? ఆలోచిస్తోంది.

'మీరు ఏమీ అనుకోకపోతే మీకో సంగతి చెప్తాను.' అన్నాడు ముకుందం. 'వెదుకపోయిన తీగ కాలికి తగిలినట్లుంది' శ్యామలకు. 'సరే! చెప్పండి!' అంది ఆతృతగా ఏమి వినవలసి వస్తుందోనని;-'ఏమీ లేదు. సారథి ఈ మధ్య డబ్బుతో పేకాట సాగించాడని విన్నాను. మీకు తెలుసో తెలియదోనని'...నావుస్తున్నాడు ముకుందం... 'మీ కుటుంబానికి బాగా పరిచయం ఉండడంవల్ల, మీతో చెప్పగలిగాను.'

కాబట్టి 'సహవాసదోషం' ఎంతపనయినా చేయిస్తుంది, మరేమీ లేదు. నాకు టైమైంది. అంటూ వెళ్ళిపోయాడు ముకుందం.

మరి కొంచెంసేపు కూర్చొని తనుకూడా లేచి వచ్చింది శ్యామల. తన బుర్ర వేడెక్కి పోతోంది. ఎందుకు ఈయనికి పేకాట. ఏమిటి దీనివల్లవచ్చే ఫలితం అందుకే ఈ మధ్య రోజూ పిల్లలమీద, నామీద...అంతి చిరాకు పడుతున్నారు.

'ఏ వ్యసనమయినా, మొదలు పెట్టకుండా ఉండాలి గాని, మొదలు పెట్టిన తరువాత ఎవరి వశం అవుతుంది.' ఎలాటి సంసారం ఎలా అయిపోయింది. ఈ విషయంలో నా సలహా అక్కరలేకపోయింది ఆయనకు, ఇంతకి నా అదృష్టం పిల్లల అదృష్టం ఎలా ఉందో? మరి ఈ 'సహవాసదోషం' ఏంతవరకు దారితీస్తుందో! అనుకుంటూ సారథిరాక కోసం ఎదురుచూస్తూ తలమీద చేతులు పెట్టుకుని అలాగే కూర్చుని ఉండిపోయింది శ్యామల.


## కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

[స్థాపితము 1938]

విడి ప్రతి ... 25 పై,

సంవత్సర చందా ... రూ. 5-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాతమ్స్, స్వదేశమిత్రన్ బుక్ స్టాల్సులోనూ దొరకును.




సంజీవి మూవీస్ వారి "నీతి-నిజాయితి" చిత్రంలో సతీష్ అరోరా-కాంచన.